అమెరికన్ టేబిల్ అండ్ గోడ లాంపులు



అంతా గాజు. కంట్రోలు ధరలు

మరియు

అమెరికన్ తయారు 'USCO' బ్రాండ్ హరికేన్ లాంతరులు

సోల్ ఏజెంట్లు: నార్తర్న్ ఇండియా యునైటెడ్ కంపెనీ,
పీపుల్సు బిల్డింగు, నేర్ పెరోజిషా మెహతారోడ్, బొంబాయి.
వెస్టిండియా మైనరోనుంచు సౌత్ డిస్ట్రిబ్యూటర్లు:
సౌత్ యిండియన్ ట్రేడ్ మెర్చెంట్స్ కంపెనీ,
పాపులర్ టవర్, 34 పైక్రాఫ్టు రోడ్ ట్రిప్లికేన్ మద్రాస్
డిస్ట్రిక్టు యేజంట్లు కావలెను.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

అజీర్ణము పొత్తికడుపులో బాధ కలిగించుచున్నదా?

మీరు పరుగెత్తునట్లు చేయుశక్తికి తోడ్పడుటకు విస్మృతమయిన మీ "28" కి తోడ్పడుడు.

మీ జీర్ణంలో సగం పొత్తికడుపులోనే కలుగును; అనగా 28 అడుగుల ప్రేగులలో కలుగును. అందువల్ల అజీర్ణబాధ కలిగినప్పుడు, కడుపులోను, పొత్తికడుపులోను సక్రమచికిత్సకై పాటుబడుడు. మీకు కావలసినది కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు. అవి విస్మృతమైన 28 అడుగుల ప్రేగులకు తోడ్పాటు నొసంగును.

భోజనమునకు ముందు, తరువాత, ఒక కార్టర్సు లిటిల్ లివర్ మాత్ర తీసికోనండి. వాటిని డైరెక్షన్సు ప్రకారం తీసికొనండి. అది మీ కడుపులోను, ప్రేగులలోను, 3 ప్రధానమైన జఠరరసములు సక్రమముగా ప్రవహించుటకు తోడ్పడును. అవి మీరు తినిన ఆహారము ప్రకృతి సిద్ధముగా జీర్ణమగునట్లు చేయును. అపాదశిరోపర్యంతము మీకు కలుగు హాయి దనము మిమ్ములను చూచి చాలమంది అనుభవించెదరు. అయితే మీరు అసలు కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు మీ కెమిస్టునుండి నమ్మకముగా తెచ్చుకొనుడు. IT. TL.

మేము రు. 1,000 సవాలుచేస్తాము
ఒక అద్భుత సృష్టి
WE CHALLENGE Rs.1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం చూడుడు, మెస్మరిజం వలన సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవారు పేదవారైనా సరే ఆరడు తలచుచున్నది వంతరష్టమైనవారైనా సరే, చేతికి చిక్కనివారైనా సరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనా సరే ఏవిధముయిన ప్రమాదాలనుండైనా సరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంటుంది. ఈ ఉంగరం పెట్టుకున్న మనిషికి పురుషుడికైనా, స్త్రీకయినా ఇంకోమనిషి (మగవారైనా, ఆడవైనా) సంపూర్ణంగా లోబడి ఉంటుంది. ఆ రెండోమనిషి ఎంత కఠినహృదయం కలవాడయినా, ఎంత గర్వం కలిగియున్నా, ఉన్నదు మిక్కిలి పిడివేయకగా ఉండ్నప్పు అసలు దయ లేకపోతే ఆమనిషి భరించలేని బాధపడేట్లుంటుంది. మీరు ప్రేమవిషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలోనూ జయంపొందువారు. కావలసినంత డబ్బు సంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాట దీని ఉపయోగించి దీని అద్భుతఫలితాలు రోలిరాత్రే కనిపెట్టండి. ఖరీదు రు. 1-15-0, 3 డస్సులు. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అదనం. 12 ధర రు. 18 మాత్రమే. 2 (2-102)
పనిచేయలేదని బుజువైతే ఖరీదు వాపసుచేస్తాం.
MOHANI BHANDAR (REGD.), (A.P.M.)
P. B. 233, LAHORE.

ముక్కామల కన్నమ్మ

శ్రీ ఆంధ్రశేషగిరిరావు

స్వర్గసమానమైన పతితో సాగుమానంచేసి ఏనాడో అమ్మవారై ఈనాటికిన్నీ ఆంధ్రదేశాన్ని అలరిస్తూన్న కాంతామణులలో కన్నమ్మ ఒకతె.

ఆకాంతామణి కార్యక్షేత్రం ముక్కామల గ్రామం.

గోదావరినదీమతల్లి ఏడుపాయల్లో ఒకటై; నేడు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి నుండలాలకి సరిహద్దుగా వెలుస్తూ ఉన్న వశిష్టగోదావరి పశ్చిమతీరాన్ని ఉంటే ముక్కామల.

ముక్కామలకి ఒకటిన్నర మైళ్లు నైరుతి మూలగా వశిష్టగోదావరి ఒడ్డునే కాకరపర్రు అనేగ్రామం ఉంది.

ముక్కామల: కాకరపర్రుగ్రామాలు హద్దుగాగల వశిష్టగోదావరి ఒడ్డును అడ్డుగ అడ్డగీతలాగా గ్రహించి పశ్చిమగోదావరిమండలంలోనికి ఒకచిన్న అర్ధచంద్రికను ఏర్పరిచా మనుకోండి. ముక్కామలనుండి ఆ అర్ధవలయం ఖండవల్లి, ఖండ్రిక, కుమారవల్లి, పెదవలి గ్రామాల్ని చుట్టుకుంటూ కాకరపర్రువద్ద ముగుస్తుంది.

ఈజనపదాలన్నిటిలోనూ పెదవలి అతి ప్రాచీనగ్రామ మనడానికి ఆ ఊరిలో నేటికిన్ని ఉన్న కొన్ని జైనశిలాలు మంచి నిదర్శనాలు.

పెదవలిలో జైనశిలాలు ఉంటే ఖండవల్లిలో ముహమ్మదీయచరిత్రయాత్రాసందర్శనమైన ఉదంతాలను కీర్తించే శిలాలు కొన్ని ఉన్నాయి.

పెదవలి, ఖండవల్లి గ్రామాలకు ఇరుగుపొరుగుగ్రామమైనందుకు ముక్కామలలో కూడా కొన్ని శిలాలు ఉన్నాయి.

అయితే-ముక్కామలశిలాలు పెదవలి శిలాలులకంటె, ఖండవల్లి శిలాలులకంటె అధునాతనమైనవి.

అధునాతనమైన ముక్కామల శిలాలల్లో కన్నమ్మ పేరంటాలు గుడి ఒకటి.

వశిష్టగోదావరిలో ముక్కామలరేవు బ్రహ్మగుండక్షేత్రమని స్థానికులు చెబుతారు. ఆదిమకాలంలో అనగా దేవతల ఈ భూమిమీద తిరిగేరోజుల్లో బ్రహ్మ అక్కడ యజ్ఞంచేశాడట. పాముపాటలో ప్రస్తుతి పొందిన బ్రహ్మగుండక్షేత్ర మదేట.

తనకు భర్తగా నిర్దేశింపబడ్డ పాముని పెట్టెలో ఉంచుకుని, ఆ పెట్టెను తలమీద పెట్టుకుని అన్నితీర్థాలు తిరిగి విసిగి వేసారి రాచపడుచు తుదకు ఆతీర్థానికి వచ్చింది.

ఆ తీర్థప్రాంతాన్ని తపస్సుచేసుకుంటూ ఉండిన మునులతో ఆమె తన గోడు చెప్పుకొంది. వారు ఆమెకు బ్రహ్మగుండక్షేత్ర మహాత్మ్యాన్ని విపులపరిచి, అందలి స్నానంవల్ల ఆమెసంకల్పం సిద్ధించి, ఆమె పాము మగడు మనుష్యరూపాన్ని పొందగలడని చెప్పారు.

మునులు చెప్పిన రీతిని ఆమె గోదావరికి వెళ్లి బ్రహ్మగుండక్షేత్రంలో స్నానం చేసింది. ఆమె పాము మగడు నరరూపాన్ని పొందాడు.

ఈ గాథ ఆధారిదే అనడానికి నిదర్శనం ముక్కామల్లో ఇప్పటికి మునికోడు (పాము పాటలోని మునులు తపస్సు చేసిన చోటు)-పాములకోడు (మునికోడునుంచి నెత్తిమీద పాములబుట్టతో రాచపడుచు గోదారికి వెళ్లిన దారి) అనే మాటలు నిలిచి ఉన్నాయి.

ఈ గాథవల్ల బ్రహ్మగుండక్షేత్రాన గోదావరినదీమందల్లి ఒకస్త్రీకి మహోపకారం చేసింది.

కాని కాలాంతరాన ఆగోదావరి నదీమతి స్థ ఆబ్రహ్మగుండక్షేత్రంలోనే స్త్రీజాతికే చెందిన మన కథానాయకురాలికి తీరని అపకారం చేసింది.

వశిష్టగోదావరిలో బ్రహ్మగుండక్షేత్రాన పడమటి గోదావరివైపున ముక్కామల ఉన్నట్లే తూర్పుగోదావరివైపున అంకంపాలెం అనే ఊరు ఉంది.

రెండుఊళ్లకి నడుమదూరం సుమారు రెండు మైళ్లు ఉంటుంది. గోదావరి వరదపొంగులో ఈ రెండుమైళ్లు ఏకంగా జలమయమై ఉంటుంది. ఉట్టిరోజుల్లో ఇటు అటు కొంత మెరకలంక పోను నడుమ నదీగర్భం అరమైలువరకు ఉంటుంది.

ముక్కామల్లోనూ, అంకంపాలెంలోనూ బాస్తీ జనసంఖ్య కమ్మవారే.

మన కథానాయకురాలైన కన్నమ్మ అంకంపాలెం కమ్మవారింట పుట్టింది. ముక్కామల్లో ఒక కమ్మయువకుణ్ణి చేపట్టింది

కొటన్‌దొర కరస్పర్శ తగిలి కపశ్శేషం పడ్డ అఖండ గౌతమి ఆ నదీతట్టే బంధితబసతరవాత ముక్కామల అంకంపాలెం గ్రామాలనడుమ వశిష్టగోదావరి బాగా మేటవేసింకలు పెంచి ఏటేట నాసులనవితి నాటికే సక్కలు దాటేపాటిరేవుగా, పుష్కలమైన పున్నమి నాటికి పావన్నానికి మాత్రం నీళ్లుగలమెరకాయగా, ఉగాదిపాడ్యమి నాటికి ఆనమనాడైనా నీళ్లులేని ఇసకబర్రగా మారుతూ ఉండ.

కాని మనకథాకాలం నాటికి అక్కడ వశిష్టగోదావరి విశాలంగానూ, లోతుగానూ ఉండి సుడినుండాలతో చూడ్డానికే భయంకరంలుపుతూ ఉండేది.

ఈపరిస్థితుల్లో ఇద్దరినుంచి అత్యధికి ఈదుకుని వెళ్లడం గజఈతగానికికూడా ఘనకార్యమే:

మనకథా నాయకురాలైన కన్నమభర్త ఇట్టిఘనకార్యాన్ని రోజుకు రెండుపూటలు రోప్పున కొన్నిమాసాలు చేశాడు.

కమ్మకులంలో తెడవులనుపట్టి ఉన్న ఆచారాన్ననుసరించి కన్నమ్మ కార్యంజరిగిన కొత్తలో కొన్నిమాసాలు అంకంపాలెంలో పుట్టింటనే ఉండిపోయింది.

ముక్కామల కాపురస్తుడైన ఆమెభర్త పొద్దస్తమానూ ముక్కామల్లో పొలంపనులు చూచుకుని రాత్రి పెందరాలే భోజనంచేసి వశిష్టగోదావరిని ఈదుకొని పడక్కి అంకంపాలెంలోని అత్తవారింటికి వెళుతూ ఉండేవాడు.

అతడు గజ ఈతగాడు. పైగామాంచిదమ్ము చుతనపు మమ్మరంలో ఉన్నాడు.

కొగా వడి, సుడిగలనుండాలతో కూడిన గోదావరిని దినదినమూ రాత్రి ఈదుకుంచడం అతనికి కష్టమనిపించేది కాదు. అందులో అతను దినదినమూ పోయేటూతనవనూసందర్శనార్థం.

రాత్రి గోదావరిని ఈదుకుని పోయి అతడు అంకంపాలెంలో అత్తింట ప్రియభార్యతో రాత్రిచేసి తూర్పుతెల్లవారకుండగా లేచి తిరిగి గోదావరిఈదుకొని ముక్కామల్లో పొలం పనికి సకాలంలో అందుకునేవాడు.

ఈరీతి దినచర్యతో అతడు కొన్నిమాసాలు సునాయాసంగా, సుఖంగా వెళ్లబుచ్చాడు. ఈతేసమయంలో నడుమ ఆయాసపడకుండా ఊతగా ఉండడానికి అతడు రోజూ ఒక చాకలిబానను తీసుకువెళ్లి తీసుకువస్తూఉండేవాడు. నీటిమీదబోర్లించి చాకలిబాన పైచక్కగా తేలి అతనికి ఈతసమయంలో ఊతతెప్పగా ఉపయోగిస్తూ ఉండేది.

బ్రహ్మగుండక్షేత్రపురేవుకి దిగువనకూడా వేలుదూరంలో గోదావరిఒడ్డున ముక్కామల చాకళ్లు చాకిరేవులు ఏర్పరుచుకుని ఉండేవారు. పొద్దుపొడిచినతరవాత కాకారు రేవుకి వచ్చేవారుకారు. పొద్దుకూకే సమయానికి వారు వెళ్లిపోయేవారు. పొద్దే ఎప్పుడు వారు తమ చాకిబానల్ని అక్కడే పోర్లించిపోయేవారు.

ఆబానల్లో ఒక దానిని రాత్రి, తెల్లవారుజామున ఈతసమయంలో కన్నమ్మభర్త ఉపయోగిస్తూఉండేవాడు. అంకంపాలెంనుంచి ముక్కామల ఈదుకుని వచ్చి అతడు చాకిబానను తిరిగి దానిస్థలంలో పోర్లించివేస్తూఉండేవాడు.

ఈతకార్యక్రమాన్ని ఉపక్రమించిన కొత్తలో అతడు ఎక్కడితీసినబానని అక్కడి పోర్లించివేస్తూ ఉండేవాడు. కాని కాలక్రమాన్ని అతడు పొలంపనికి యథాకాలం అందుకోవాలనే తహతహలో చాకిబానను యథాప్రదేశాన్ని వేళితం చేయడం కొద్దిగా ఎమరేవాడు. చాకిబానని సరిగా ఎక్కడి తీశాడో అక్కడ కాక ఆసమీపంలో ఎక్కడో ఒకచోట బోర్లించి అతడు కొందరగా ముందుపనికి పోతూఉండేవాడు.

పొద్దుపొడిచాక చాకలివాళ్లు వచ్చి తమ తమ చాకిబానల్లో ఒకటి తాము పెట్టినచోట కాక స్థలాంతరాన్ని ఉంటూఉండడము గమనించినారు. ఇట్లా వారు బహువారాలు గమనించారు.

రోజురోజూ తమచాకిబానల్లో ఒకటి పెట్టినచోట ఉండకుండా మారుతూవుండడానికి కారణం ఏమిటి? ఎంతగాఆలోచించినా చాకలివాళ్లకు ఏమీ పాలు పోలేదు.

ఆ చాకిరేవులు ఉన్న ప్రదేశం రస్తా కాదు. పొద్దుకూకేసరికి అక్కడ నుయ్యి ఎంటూ ఓదరంగా ఉండి ఎవరురావడానికైనా భయంవేస్తూఉంటుంది.

దగ్గరలో జనపదం ఏమీలేదు. అక్కడికి దగుపవాలులో రాయివేటు దూరంలో మాత్రం ఒక మర్రిక్రింద సన్యాసులు మకాముగా ఉంటున్నారు. ఆ నిస్సంగులకు చాకిబానలతో ఏమి పని ఉంటుంది?

ఇంచుమించు సూర్యుడు అస్తమించేరకు చాకళ్లు అక్కడే ఉంటారు. పొద్దుపొడిచిగడియకో, అరగడియకో తిరిగి వారు రానేవస్తారు. ఈలోగా చాకిబానని కరుగుతూ ఉండేది ఎవరు?

మనుష్యులా? దెయ్యాలా?

చాకలివాళ్లకు సందేహం దినదినమూ హెచ్చింది. సోదా చూద్దామని వారు ఒకనాడు కాల్చని పచ్చిబానలు తెచ్చి అక్కడి పోర్లించి పండుబానల్ని ఇంటికి పట్టుకుపోయారు.

ఈ సంగతి మన కథానాయకుడికి తెలియదు. మామూలుగా ఆనాడుకూడా అతడు చిక్కపొద్దువేళ భోజనం చేసి గోదావరి రేవుకి వచ్చాడు; ఎప్పటిమాదిరిగా చాకిబానని తీసుకుని గోదావరికి అడ్డపడ్డాడు.

అతడు గోదావరి మధ్యానికి వెళ్లేసరికి పచ్చిబాన నీటిలో దాని విచ్చిపోయింది. ఆ పచ్చిబానవంటలోనూ అది ఒక సుడిమధ్యలో విచ్చిపోయింది.

అనుదినసాధనతో ఈతలో మొనగాడైన అతణ్ణికూడా అసుడిలోని జలగుహం లాగి తీసేసింది. అతను భాధలుచూపి ముందుకు ఈదలేకపోయాడు. వెనక్కిన్ని మరలలేకపోయాడు.

అవి వరదగోజులూ కావు. నది ఆస్థితి ప్రవాహవేగంలోనూ లేదు. ఏనా అతడ కొంగబానతో దొంగసుడిలోపడి ఆ సుడికి గిరగిర తిరిగి మునకలు వేశాడు; నీళ్లి తాగాడు. జలదేవతకు బలి ఐనాడు.

అంకంపాలెంలోని కన్నమ్మకు తన అత్తవారిలోని ఈమార్పు ఏమీ తెలియదు. యథారీతిని ఆమె ఒళ్లంతా కళ్లుచేసుకుని మగడి రాకకు ఎదురుచూస్తూ ఉంది.

ఎంతసేపు ఎదురుచూసినా అతడు రాలేదు. కోడికి ఆమెకూ ఒకేసారి తెల్లవారింది. నిద్ర రాత్రి రాలేదన్న సంగతి కన్నమ్మ తన తండ్రికి చెప్పింది. సంగతి కనుక్కు మన్నదామని అతడు ముక్కామలకు బయలుదేరాడు.

సూర్యునిలాగ నియమంతప్పక రోజూ పొలం పనికి అందుకునే కొడుకు నాడు ఇంకా రాకపోవడానికి కారణం తెలియక కొంచెం కంగారుపడుతూ అతని తండ్రి ముక్కామలనుంచి అంకంపాలానికి ప్రయాణమయ్యాడు.

అంకంపాలెం ఆసామీ ముందు బయలుదేరాడు కాబట్టి గోదావరిని దాటి ముక్కామల రేవుకి చేరాడు. ఆరేవులో బియ్యం పళ్లు ఇద్దరూ కలుసుకున్నారు. అన్యోన్యం పలకరించుకున్నారు.

వారిద్దరికీ గుండెల్లో రాయిపడింది. ప్రేమ అధికమై ఉన్నచోట అపాయ శంకకూడా అధికమై ఉంటుంది. అతగాణ్ని గోదావరి ఏదో చేసిఉంటుందని వారు ఇద్దరూ అనుకున్నారు.

ఇంతలో సన్యాసులమర్రికి ఎదురుగా ఉన్న గోదావరి రేవులో ఏదో కలకలం బయలుదేరింది. స్నానాలు సాగించక సన్యాసులు ఒడ్డున నిలబడి ఏదో వస్తువుని చూస్తూఉన్నారు. బియ్యంకుళ్లు ఇద్దరూ అక్కడికి పోయి చూసేసరికి వాళ్లి అనుకున్నంతా ఐంది.

సర్వసంగపరిత్యాగులైన సన్యాసులు అఘమర్షణస్నానార్థం అనుదినమూ ఉపయోగించుకునే దివ్యఘట్టంలో మన కథానాయకుడైన కన్నయువకునిశవం తేలిఉంది.

అంకంపాలెంలోని కన్నమ్మకు పతిజలమరణవార్త తెలిసింది. తోడనే ఆసాధ్వి తలుపెడలివచ్చి సన్యాసుల స్నానపురేవులో తితో సాగుమానం చేసింది.

సర్వసంగపరిత్యాగులైన సన్యాసులకు కూడా ఆసాధ్వి సహగమనసాహసం ఆశ్చర్యపరిచింది. కాగా వారు ఊరంతా ఊడలతో విశాలరమ్యమైన తమ మర్రికింద ఆ పేరంటాలికి ఒక గుడికట్టారు, ఆగుడిలో వెలసిన దేవతకువారు ప్రథమపూజారులుఅయ్యారు.

కాలక్రమాన్ని గోదావరికి పోతగట్టులు పుట్టాయి. ఆఏటిగట్టులపక్కనే పెద్దకాలులు పుట్టాయి.

ఈ ఏటిగట్టుల్లో ఒకటి, ఈపెద్దకాలుల్లో ఒకటి సన్యాసుల మర్రిని ఏటివైపుకు తోసి దానిని ఒరసుకుంటూ సాగిపోయాయి.

క్రమంగా ఆప్రాంతం విశేషజనాకీర్ణం ఐంది. కాగా జనాకీర్ణప్రదేశపు మర్రిని పీడిస్తే సన్యాసులు విజనస్థలానికి పోయారు.

వారు వీడిన పిమ్మట మర్రిఊడలలో చిన్నవి పళ్లుదోముపుల్లలుగా, పెద్దవి కట్టెపేళ్లుగా ఖర్చుపడిపోయాయి. క్రమంగా దానికొమ్మలుకూడా నికృష్టపడిపోయాయి. మోకులు తిరిగే దానిమానుమాత్రం నేటికిన్నీ నిలిచిఉండి సన్యాసుల మర్రి అనే పేరును నిలుపుకునిఉంది.

ఆతప శీతానిలవర్షవారణమైతనను కాపాడుతూ ఉండిన సన్యాసుల మర్రిస్థితి సర్వవిధాలా సన్యాసమైపోగా పేరంటాలమ్మ ఎండకి ఎండకి ఎండుతూ, చలికి వణుకుతూ, గాలికి అల్లాడుతూ, వర్షానికి తడుస్తూ కాలము వెళ్లబుచ్చుతూ ఉండింది.

ఈమాత్రపుస్థితిలోకూడా ఆగుడిని ఉంచడానికి గోదావరమ్మకు సమ్మతంలేకపోయింది.

ఎక్కడనుంచో వచ్చిన రాచపడుచు తాము మగనికి నరరూపమిచ్చి దయపెట్టి స్త్రీజనపక్షపాతి అనిపించుకున్న బ్రహ్మగుండక్షేత్రపు గోదావరమ్మ ఎందుచేతనో ఆ తీర్థస్థురాలైన కమ్మపడుచుమీద కసి చూపింది.

ఆమె ఆకమ్మకాంత కాంతునికి తన భార్యాన్ని శ్మశానవాటికగా చేసింది. అంతితో ఆమె కసితీరలేదు.

ఒకానొక ప్రావృట్కాలంలో ఆమె ఉబ్బెత్తుగా పొంగికన్నమ్మ పేరంటాలమ్మ గుడిని, ఆగుడిపక్క పోతగట్టుని, ఆపోతగట్టులోతట్టు పెద్దకాలవని తనఏటినోటిలో వసుకుంది. మోకులు తిరిగేమానుగల సన్యాసుల మర్రినిమాత్రం గంగమ్మ కదల్చలేదు.

ప్రభుత్వంవారు తమకు కావలసిన పోతగట్టుని పెడగాపోతారు; ఆకొత్తపోతగట్టుకు లోనైపున పెద్దకాలువ తవ్వారు.

పోతపోతగట్టుతోబాటు, పోతకాలవతోబాటు ఏటిలో కలిసిన కన్నమ్మ పేరంటాలి గుడి ఊసుమాత్రంవారు ఎత్తుకోలేదు.

కొంతకాలానికి పిమ్మటముక్కామలము నబు— కమ్మకులస్థుడు-ఆగుడిసంగతి తడివాడు. అమ్మవారు అతనికలలో కనిపించి తనగోడు చెప్పుకుని స్థలాంతరంలో తనగుడి కట్టించుమని చెప్పిందని పామరులు అంటారు; ధార్మికుడు, భక్తుడు కాబట్టి అతడు స్వబుద్ధితోనే ఆదేవాలయాన్ని కొత్తస్థలంలో కట్టడానికి పూనుకున్నాడని ఉచితజ్ఞులు అంటారు; అతడు కమ్మకులస్థుడు కాబట్టి కులాభిమానంకొద్దీ అంగుకు పూనుకున్నాడని పండితులు అంటారు.

ఏమైతేఏమి—అతడు కొత్తపోతగట్టుకి లోపల, కొత్తపెద్దకాలవకి ఇతరల విశాలస్థలంలో కన్నమ్మ పేరంటాలి గుడికొత్తగా కట్టించాడు. ఈనిర్మాణం జరిగి ఇప్పటికి మూడు తరాలు ఐ ఉంటుంది.

ఈనుడికి ఇప్పుడు గమళ్ల వాళ్లు పూజారులు.

ముక్కామల్లో కమ్మవారింట పెళ్లి పేరంటాలు జరిగినప్పుడల్లా కన్నమ్మ పేరంటాలుమ్మగుడిలో బోనంబంతి సాగించడం ఇప్పటికీ తప్పని ఆచారమై ఉంది.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No7 Sambu Chetty Street, G. T. Madras.



79 సంవత్సరముల నుండి వృత్తము గైన పెట్రోలియం ద్రవ్యములకు చిహ్నములుగా నున్నవి.

స్టాండర్డు-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(కంపెనీ వాటాదార బాధ్యత పరిమితమైనది)

సహాయకారియా నష్టకారియా?



భారతదేశపు భవిష్యత్తుకు ఈనాడు అత్యంతావసరమైనది పొదుపరితనము. ఈ యుద్ధకాలంలో దేశంలో కొనుగోలు శక్తి అధికంగా ఉంటున్నది. కొనుగోలు శక్తి అంటే ధనము, నగదు, రూపాయలు, పొదుపు ఉంటే అధికతరంగా ఉన్నయీ కొనుగోలు శక్తి, అంటే, మిగిలిపోయే రూపాయలు, మీకున్న దేశానికిన్ని చాలామేలు చేయగలవు. అజాగ్రత్తగా లెక్కలేకుండ ఖర్చు చేసేస్తే అందువల్ల చాలా అపకారం జరుగగలదు. వస్తువుల ధరలు అపరిమితంగా పెరిగి పోగలవు.

యుద్ధకాలపు ఇండియాలో వస్తువుల కొరత యేర్పడియున్నది. వస్తువుల అక్కర తగ్గకపోతే ధరలు హెచ్చుగానే ఉండి పోవును. కంట్రోలు పద్ధతుల వలన ధరలు పెరిగిపోకుండా ఉన్నవి. కాని, ధరవరులు పెరిగిపోకుండా చేసే ప్రయత్నంలో మీరు చేయగల సహాయమంతా కావలసియున్నది.

వివేకంతో కూడిన పెట్టుబడులు పెట్టండి: నగల మీదను, భూములమీదను, ఇండ్లమీదను, తయారు చేయబడే సామగ్రి మీదను, యితర వస్తువుల మీదను డబ్బు పెట్టుబడి పెట్టకండి. ఈ రోజులలో అత్యుత్తమమైనవీ భద్రమైనవీ పెట్టుబడులు ఏవంటే, ఇన్సూరెన్సు (భీమా), సహకారసంఘాలు, సేవింగ్సుబ్యాంకు అకౌంటు, లేక, పోస్టాఫీసు సేవింగ్సుబ్యాంకు-వీటిలో డబ్బువేయడం అన్నిటికంటే సర్వోత్తమమైనది, ప్రభుత్వ ఋణాలలోనో, దేశీయ సేవింగ్సు సర్టిఫికేట్సులోనో మీధనం వినియోగం చేయడమే.

పాపులోనికి మీరువెళ్లి ఏదైనా కొనదలచినప్పుడల్లా ఈప్రశ్న ఆలోచించుకోండి "నిజంగా నాకు ఇది అవసరమేనా?" స్వయం నిరాకరణవలన మీరిప్పుడు ధరలు తక్కువగా ఉండేటట్లున్ను, డబ్బువిలువ ఎక్కువగా ఉండేటట్లున్ను చెయ్యడానికి తోడ్పడతారు. మీడబ్బు కూడా మిగుల్చుకొన్నవారవుతారు.

వీలైనంత ఎక్కువగా కూడికే చెయ్యండి. మిగిల్చినదంతా పెట్టుబడి పెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1111 TG,